# థాయిలాండ్ ప్రధాన మంత్రి భారత్ పర్యటన (జూన్ 16-18, 2016)

జూన్ 16, 2016

భారత ప్రధాన మంత్రి ఆహ్వానం మేరకు, థాయిలాండ్ ప్రధాన మంత్రి హిస్ ఎక్సేలేన్సి జనరల్ ప్రయుత్ చాన్-ఓ-చ 16-18 జున్ , 2016 లలో భారత్ వస్తున్నారు. 26 మే, 2014 న థాయిలాండ్ ప్రధాన మంత్రి పదవి చేపట్టిన అనంతరం ఇది జనరల్ ప్రయుత్ చాన్-ఓ-చ భారత్ కు చేస్తున్న మొదటి పర్యటన. ప్రధాన మంత్రి జనరల్ ప్రయుత్ చాన్-ఓ-చ తో పాటు వారి సతీమణి, అసోసియేట్ ప్రొఫెసర్ నరపోర్న్ చాన్-ఓ-చ మరియు ఉప ప్రధాన మంత్రి, అనేక కాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు మరియు వాణిజ్య నేతలతో కూడిన ఓ దేలేగేషన్ వస్తున్నది.

థాయిలాండ్ ప్రధాన మంత్రి 16 జూన్, 2016 న న్యూ ఢిల్లీ కి వేంచేస్తారు. 17 జూన్ ఉదయం రాష్ట్రపతి భవన్ లో గౌరవాభివందనం స్వీకరించిన తరువాత వారు మహాత్మా గాంధీ సమాధి వద్ద పుష్ప గుచ్చాలు ఉంచుతారు. భారత విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ థాయిలాండ్ PM ను వెళ్లి కలుస్తారు.

17 జూన్ న థాయి PM భారత ప్రధాని తో సమవేశమయి వారితో దేలేగేషన్-స్థాయి చర్చలు జరుపుతారు. థాయి PM మరియు వారితో పటు విచ్చేసిన డెలిగేషన్ గౌరవార్ధం ప్రధాని విందు ఏర్పాటు చేస్తున్నారు. థాయి PM ఉప రాష్ట్రపతి ఎం. హమీద్ అన్సారి ని వెళ్లి కలుస్తారు. 17 జూన్ న FICCI / CII / ASSOCHAM కలిసి నిర్వహించే ఓ వాణిజ్య కార్యక్రమములో థాయి PM ప్రసంగిస్తారు. ఈ పర్యటనలో భారత్-థాయిలాండ్ సంయుక్త వాణిజ్య ఫోరం తమ మొదటి సమావేశాన్ని నిర్వహించి తమ సూచనలను 17 జూన్ న జరిగే వాణిజ్య కార్యక్రమములో అందిస్తారు. న్యూ ఢిల్లీ పర్యటన తరువాత థాయి PM 18 జూన్ న బొద్ గయా సందర్శించి అక్కడి నుండి థాయిలాండ్ రవాణా అవుతారు.

థాయిలాండ్ తో భారత్ కున్న ఉత్తమమైన సంబంధాలు ASEAN తో భారత్ కున్న వ్యూహాత్మక భాగాస్వామ్యములో ముఖ్యమైన మరియు కీలకమైన అంశము. భారత్ యొక్క ' లుక్ ఈస్ట్ " విధానాన్ని థాయిలాండ్ యొక్క ' లుక్ వెస్ట్ ' విధానం పరిపూర్ణం చేసి రెండు దేశాలను మరింత దగ్గర చేశాయి. ఎప్పటి కప్పుడు జరిగే ద్వైపాక్షిక రాకపోకలు మరియు ద్వైపాక్షిక సంస్థల యంత్రాంగాల సమావేశాలు భారత్-థాయిలాండ్ సంబంధాలకు బలమైన శక్తిని ఇచ్చి, భద్రత, రక్షణ, వాణిజ్యం, శాస్త్ర & సాంకేతిక మరియు విద్యా వంటి కీలక రంగాలలో పురోగతిని సాధించేలా చేశాయి. భారత్ మరియు థాయిలాండ్ లు బలమైన ఆర్థిక శక్తి కలిగి వున్నాయి మరియు వివిధ రంగాల లోనికి విస్తరిస్తూ పెరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడి రెండు ఆర్థిక వ్యవస్థల అభివృద్ధిని మరియు పరిపక్వతను ప్రతిబింబిస్తాయి. విస్తృతమైన ఇరు ప్రజల సంబంధాలు భారత్-థాయిలాండ్ ల బంధానికి కేంద్ర బిందువు. 2015 లో, 10 లక్షలకు పైగా భారత సందర్శకులు థాయిలాండ్ ను సందర్శించారు కాగా 100,000 కు పైగా థాయి సందర్శకులు భారత్ సందర్శించారు.

న్యూ ఢిల్లీ

జూన్ 16, 2016